ప్రజాశక్తి

ఆదివారం 7 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

తగ్గిన దిగుబడి

వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై పంట అమ్మకం

వాతావరణం ఎప్పుడెలా ఉంటుందోనని రైతుల్లో భయం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఖరీఫ్ ప్రారంభంలో ఎదురైన ఆటుపోట్ల వల్ల వరి సాగులో పంట చేతికందడం ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో అది పంట దిగుబడిపైనా ప్రతికూల ప్రభావం చూపుతోంది. గతేడాది ఎకరాకు 40-45 బస్తాల దిగుబడి రాగా ఈ ఏడాది 30-35 బస్తాలకే పరిమితమైంది. ఈ లేక్కన ఎకరాకు 10 బస్తాల వరకూ రైతులు నష్టపోయారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లోనూ ఇకెవైసి, తేమ శాతం తదితర నిబంధనలతో పంట అమ్ముకోవడం కష్టమవుతోంది. దీంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. అయితే వారు కూడా రైతుల ఇబ్బందులను ఆసరాగా చేసుకుని ధరలు ▶ 2లో

ఎకరాకు... రూ.15వేలు నష్టం

ధాన్యం రైతులు దెబ్బతీస్తున్న ప్రభుత్వ నిబంధనలు : రైతు సంఘం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వానల వల్ల పంట దెబ్బతింటుందనే భయంతోలో ఉన్న ధాన్యం రైతుల వద్ద పంటను ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు కొంటున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని చిర్రావూరులో రైతు సంఘం నాయకులు శనివారం పర్యటించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వ్యాపారులు కొనడం లేదని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుందాంటే తేమ 17 శాతం నిబంధన వల్ల తిరస్కరిస్తున్నారని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం రైతులకు మద్దతు ధర బస్తాకు రూ. 1792 ప్రకటించినా రైతుల వద్ద ▶ 2లో

పేదల హక్కులకు భరోసా రాజ్యాంగం

అంబేద్కర్ వర్ధంతి సభలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి

ప్రజాశక్తి-గుంటూరు

రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొందుపరిచిన సమానత్వం, స్వేచ్ఛ, న్యాయ మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని కులవివక్షత నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అన్నారు. శనివారం బ్రాడీపేటలోని కెవిపిఎస్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి జె.నవీన్‌కుమార్ అధ్యక్షతన అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. మాల్యాద్రి మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం పాలనా పుస్తకం మాత్రమే కాదని, దళిత, గ్రామీణ పేద ప్రజల హక్కులకు భరోసా అని చెప్పారు. నేడు కులవివక్ష ఇంకా అనేక రూపాల్లో కొనసాగుతూనే ఉందని, అంబేద్కర్ చెప్పిన శాస్త్రీయదృక్పథం, సామాజిక న్యాయ పోరాటం మన ఉద్యమాల మార్గదర్శకం కావాలని అన్నారు. రాజ్యాంగ చర్చావేదిక నాయకులు ఎ.హరి మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కులంగా తక్కువ చేసిన చరిత్రను అంబేద్కర్ విచ్ఛిన్నం చేశారని, కానీ సమాజంలో వివక్ష ఇప్పటికీ కనిపిస్తోందన్నారు. విద్యాసంస్థలు, ఉద్యోగాలు, సామాజిక సంబంధాల్లో దాచిన కులతత్వం పెరుగుతోందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం అత్యవసరమని చెప్పారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన దారి కేవలం దళితుల కోసమే కాదని, శాస్త్రీయ, భారత సమాజం కోసం అని అన్నారు. పేదల భూములు, హక్కులు, గౌరవం కోసం పోరాటాల్లో అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకమని, కులవివక్షకు వ్యతిరేకంగా అన్ని వర్గాలు ఐక్యం కావాలని అన్నారు. అంబేద్కర్‌ను ▶ 2లో

వర్సిటీలో రేపటి నుండి యువజనోత్సవాలు

ప్రారంభోత్సవానికి హాజరుకానున్న సినీ సంగీత ఎస్ఎస్.థమన్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అంతర్ కళాశాలల యువజనోత్సవాలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ముస్తాబైంది. వర్సిటీ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాల నిర్వహణకు క్రీడా మైదానంలో ప్రత్యేక వేదికను సిద్ధం చేశారు. ఆయా విభాగాల్లో జరిగే సాంసకర్ృతిక పోటీల నిర్వహణ షెడ్యూల్‌ను వర్సిటీ అధికారులు ప్రకటించారు. వర్సిటీ కళాశాలలతో పాటు అనుబంధ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో యువజన ఉత్సవాలకు హాజరుకానున్న నేపథ్యంలో పూర్తి సదుపాయాలు కల్పించి, ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ▶ 2లో

గంజాయి రవాణా, విక్రయం కేసులో 8 మంది అరెస్టు

3 కిలోలకుపైగా సరుకు స్వాధీనం - 2 లో

తహశీల్ధార్ కార్యాలయం ఎదుట మృతదేహంతో ఆందోళన

పొలం విషయంలో అధికారులు స్పందించకపోవడంతో గుండెపోటుతో చనిపోయాడని ఆగ్రహం

ప్రజాశక్తి - కారంపూడి

తన పొలాన్ని మరొకరు రాళ్లు పాతి ఆక్రమించుకున్నారని, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో మనస్థాపనికి గురైన కారంపూడికి చెందిన బత్తుల ముసలయ్య గుండెపోటుతో శనివారం మృతిచెందాడు. దీంతో మృతుని కుటుంబీకులు, బంధువులు తహశీల్ధార్ కార్యాలయం ఎదుట మృతదేహంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ ఆందోళన చేపట్టారు. ఒక దశలో రాస్తారోకోకు పూనుకోగా ఎస్ఐ వాసు వారికి సర్దిచెప్పారు. తహశీల్ధార్‌తో పోలీసులు, కొందరు పెద్దలు చర్చించారు. పొలం విషయంలో న్యాయం చేస్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తహశీల్ధార్ హామీతో ఆందోళన ముగిసింది. ఎన్నో ఏళ్ల నుండి వినుకొండ రోడ్డులో తమ పొలం ఎకరం రెండు సెంట్లు ఉందని, వీటికి సంబంధించి పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయని చెప్పారు. అయితే తమ పొలంలో వేరే వారు ఎవరో వారి పోలమంటూ రాళ్లు పాతరని, దీనిపై తమకు న్యాయం చేయాలని మృతుని కుటుంబీకులు చెబుతున్నారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలను నుండి వివిధ సమస్యలపై అర్జీలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్వీకరించారు. కుటుంబాన్ని పోషించే తమ కుమారుడు కాల్వలో పడి చనిపోవడంతో ఇబ్బంది పడుతున్నామని 10వ వార్డుకు చెందిన షేక్ అబ్దుల్ వేడుకోగా దీనిపై పల్నాడు జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా మాట్లాడి న్యాయం చేయాలని కోరారు. టిడ్కో ఇళ్లను మార్చినాటికి పూర్తి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటుపై అర్జీలు రాగా వాటిపైనా అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. పింఛన్ల దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని, ఇళ్ల స్థల అర్జీలనూ పరిష్కరిస్తామని చెప్పారు. నాయకులు ఎన్.సదాశివరావు, కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, సమాధ్‌ఖాన్, మధన్ మోహన్, రవి, వీరారెడ్డి, రఘురామారావు, కోటేశ్వరరావు పాల్గన్నారు.

వర్సిటీలో రేపటి నుండి యువజనోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

యువజన ఉత్సవాల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.మురళీమోహన్ తెలిపారు. ప్రారంభోత్సవానికి సినీ సంగీత దర్శకుడు ఎస్.ఎస్.థమన్ వస్తున్నట్లు ప్రకటించారు. సోమ, మంగళ, బుధవారాలలో మూడ్రోజులపాటు మ్యూజిక్, డాన్స్, లిటరరీ ఈవెంట్స్, థియేటర్, ఫైన్ ఆర్ట్స్ వంటి అంశాలలో పోటీలు జరుగనున్నాయి. ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పలు కమిటీలను ఏర్పాటు చేశారు. యువజన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది.

ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఓఎస్డి (స్టూడెంట్ ఎఫైర్స్) ప్రొఫెసర్ ఆర్వి. ఎస్.ఎస్.ఎన్.రవికుమార్ చెప్పారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సురేష్‌కుమార్, యూత్ ఫెస్టివల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.మురళీమోహన్‌తో రెక్టార్ ఛాంబర్లో శనివారం వారు మీడియాకు వివరాలు వెల్లడించారు. 50 ఏళ్లుగా ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వర్సిటీ కళాశాలలతో పాటు అనుబంధ కళాశాలలు కూడా ఇందులో భాగస్వాములుగా ఉంటాయన్నారు. ఇప్పటి వరకు 650 మంది విద్యార్థులు వివిధ కళాశాలల నుంచి నమోదు చేసుకున్నారని తెలిపారు. ఉత్తమ ప్రదర్శనలను సౌతాజోన్, ఆలిండియా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. 2024లో సౌత్ జోన్లో రెండు, ఆలిండియా స్థాయిలో ఒక పతకాన్ని సాధించినట్లు తెలిపారు. మూడేళ్ల క్రితం వర్సిటీలో ప్రారంభించిన ఫైన్ ఆర్ట్స్, లలిత కళల విభాగాల ఏర్పాటుతో విద్యార్థులు రాణిస్తున్నారని అన్నారు. పోటీలను పారదర్శకంగా నిర్వహించేందుకు న్యాయ నిర్ణేతలుగా నందీ అవార్డు గ్రహీతలను, ప్రభుత్వ సాంస్కృతిక కళాశాలల ఆధ్యాపకులను తీసుకొస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - తెనాలి : భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవాల్లో భాగంగా మండలంలోని నందివెలుగు జెడ్‌పి పాఠశాల విద్యార్థులకు శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ తెనాలి కో-ఆర్డినేటర్ కంచర్ల రజని అధ్యక్షతన నిర్వహించిన పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు రజినితోపాటు హెచ్‌ఎం శివపార్వతి బహుమతులు ప్రదానం చేశారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయకుంటే ఉద్యమాలు ఉధృతం : సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని

కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య నగర్‌లో శనివారం ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రామారావు మాట్లాడారు. కార్మిక వర్గం సుదీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లనును తెచ్చిందని, వీటిపై కనీసం పార్లమెంటులోగాని, ప్రతిపక్షాలతోగాని చర్చించకుండా ఏకపక్షంగా అమలుకు పూనుకుందని విమర్శించారు. కార్మికులకు కనీసం సంఘాలను పెట్టుకునే హక్కు కూడా లేని పరిస్థితి ఈ కోడ్‌ల వల్ల వచ్చిందని, ఉద్యోగ భద్రత, సమ్మె చేసే హక్కును కోల్పోతారని చెప్పారు. యాజమాన్యాలపై దయాదాక్షిణ్యాంపై కార్మికవర్గం ఆధారపడే దుస్థితి వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం బాటలోనే పయనిసోందని, కార్మికులు 12 గంటలపాటు పనిచేసే నిబంధనలను తెచ్చిందని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజీ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారాలు రూ.1300కే కొంటున్నారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరలకు కొనాలని, ఇందుకు ఆటంకంగా ఉన్న నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు. పెదకాకాని మండలంలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని ఉంటున్న పేదలకు పట్టాలివ్వాలన్నారు. ఇదిలా ఉండగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బి.బాబురావు, సాంబయ్య, వెంకటేశ్వర్లు, రాఘవయ్య, ఆదాం పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గంజాయి రవాణా, విక్రయం కేసులో 8 మంది అరెస్టు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

గంజాయి రవాణా, విక్రయం, వినియోగిస్తున్న కేసుల్లో నల్లపాడు పోలీసులు 8 మందిని అరెస్టు చేశారు. వారి నుండి 3.195 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో ఆరుగురు గతంలో పలు కేసుల్లో నిందితులే. ఈ మేరకు వివరాలను సౌత్ డిఎస్పీ భానోదయ శనివారం నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో మీడియాకు వెల్లడించారు. అరెస్టయిన వారిలో గుంటూరుకు చెందిన ముప్పిరి సుబ్బారావు, వేముల యోహన్, షేక్ షఫీ, గాజులవర్తి హర్షవర్ధన్‌చంద్, షేక్ ఇమ్రాన్, షేక్ షరీఫ్, నిమ్మగడ్డ వెంకటేష్, షేక్ ఆసిఫ్ ఉన్నారు. ప్రధాన నిందితుడు ముప్పిరి సుబ్బారావు గంజాయి, మద్యపానం అలవాటు కారణంగా వేముల యోహాన్, షేక్ షఫీ, గాజులవర్తి హర్షవర్ధన్‌లతో పరిచయం ఏర్పరచుకున్నాడు. గంజాయి రవాణా ద్వారా డబ్బు సంపాదించవచ్చని వారిని ఒప్పించడంతో నిందితులు సుమారు నెల క్రితం విజయవాడ రైల్వేస్టేషన్ నుండి ఒడిశా రాష్ట్రంలోని అలసందాపూర్ ప్రాంతానికి వెళ్లి 6 కిలోల గంజాయిని కిలో రూ.2 వేల చొప్పున కొనుగోలు చేశారు. తరువాత ఆ గంజాయిని గుంటూరులో తమ పరిచయస్తులకు విక్రయించారు. నిందితులను పెదపలకలూరు రోడ్డు నారాయణ కాలేజీ మార్గంలోని గొల్లవారిపాలెం డొంక వద్ద ఉండగా అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ భానోదయ, నల్లపాడు సిఐకే. వంశీధర్ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ.. వెనక ముసుగుల్లో నిందితులు

తగ్గిన దిగుబడి

(మొదటి పేజీ తరువాయి)

దిగ్గోస్తున్నారు. ఇదేమిటని అడిగితే పంట కొనడం మానేస్తున్నారు.

మండలంలో 22 వేల ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగైంది. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలకు విత్తిన విత్తనాలు కుళ్లిపోయి రెండోసారి విత్తుకోవలసి వచ్చినది. దీనితో దాదాపు 20 రోజులు పంట కోతలు ఆలస్యమయ్యాయి. పంట దిగుబడిపై ఇదే ప్రధానంగా ప్రభావం చూపింది. ఇటీవల తుపానులు భయపెట్టినా ప్రస్తుతం వాతావరణం అనుకూలిండంతో రైతులు మిషన్ల ద్వారా కోత కోసిన వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. మండలంలోని ఈమని, పెనుమూలి, పెద్దపాలెం, కంఠంరాజు కొండూరు క్లస్టర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఇకెవైసి చేయించుకున్న రైతుల నుండే పంటను కొంటున్నారు. ఇక్కడ అమ్ముకోలేని వారు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. డెల్టా ప్రాంతంలోని వ్యవసాయ భూమిలో దాదాపు 80 శాతాన్ని కౌలురైతులే సాగు చేస్తున్నారు.

మండలంలో మినుముతో పాటు అరటి, పసుపు, కూరగాయలు, ఆకుకూరలూ సాగవుతున్నాయి. వెయ్యి ఎకరాల్లో మినుము సాగవ్వగా ప్రస్తుతం కోత దశలో ఉంది. ఈ దశలో వానలొస్తే రైతులు తీవ్రంగా దెబ్బతింటారు. పసుపు 500 ఎకరాల్లో, కూరగాయలు, ఆకు కూరలు వెయ్యి ఎకరాల్లో సాగవుతూ వివిధ దశల్లో ఉన్నాయి. ప్రస్తుతం చల్లటి వాతావరణానికి ఈ పైర్లు పచ్చగా కనివిందు చేస్తున్నాయి. అయితే ఈ పంటల దిగుబడి కూడా వర్షాభావం పై ఆధారపడి ఉంది. పూత దశలో ఉన్న మినుము కూరగాయల చేలు వర్షం వస్తే పూత రాలిపోతుందని రైతులు భయపడుతున్నారు. మరోపక్క పంట చీడపీడల బారిన పడకుండా కాపాడుకునేందుకు ఎప్పటికప్పుడు వాతావరణంతో సంబంధం లేకుండా సస్యరక్షణ చర్యలు చేపడుతూనే ఉన్నారు. ఒకపక్క పచ్చ పచ్చగా ఉన్న మెట్ట చేలు మరొకపక్క లేత పసుపు రంగులో ఉన్న ధాన్యం చేలు చూపరులకు కనువిందు చేస్తున్నాయి.

రబీకి ఎరువులు సిద్ధం

రవి సీజన్‌కు 3000 టన్నుల ఎరువులు రైతులకు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు తెలిపారు. ఖరీఫ్‌లో వర్షాలకు రెండు మూడు సార్లు విత్తనాలు విత్తి అధిక పెట్టుబడి పెట్టిన రైతులు రబి పంటలైన మొక్కజొన్న, జొన్న పంటలపై ఆధారపడతారు. దీనితో అధిక దిగుబడి కోసం ఎరువులు కూడా అధికంగానే ఉపయోగిస్తారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రైతుల అవసరం మేరకు ఎరువులు సిద్ధం చేస్తున్నట్లు ఏవో చెప్పారు.

పేదల హక్కులకు భరోసా రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)

విగ్రహాలకే పరిమితం చేయకుండా, విగ్రహాల ఆయన విలువలకు కృతజ్ఞత చూపాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్.కోటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, కష్ణకాంత్, అనురాధ, పద్మ, ఖాసీం, నికల్సన్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన అమరావతిలో అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలేసి నివాళులర్పించారు. బి.సూరిబాబు, డి.ప్రసాద్, టి.లక్ష్మణ్, బూషి మాస్టర్, డాక్టర్ షరీఫ్, నాగబాబు, ఎస్.రాజ్‌కుమార్, కె.ఎషియా, పౌలు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.15 వేలు నష్టం

(మొదటి పేజీ తరువాయి)

నుండి ఒక్కగింజ కూడా కొనలేదని, మరోవైపు వ్యాపారులు రూ.1300కే కొంటున్నారని చెప్పారు. ఈ కారణంగా రైతులు ఎకరాకు రూ.15 వేల చొప్పున నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కష్టనష్టాలకోర్చి సాగు చేసిన పంటను ప్రభుత్వం నిబంధనల్లేకుండా కొనాలని, తేమశాతం 22కు సడలించాలని డిమాండ్ చేశారు. పరిశీలనలో నాయకులు డి.వెంకటరెడ్డి, పి.కృష్ణ, బి.గోపాలరావు, బి.సుబ్బారావు, పి.శివనాగేశ్వరరావు, బి.సంసోన్, ఎన్.విజయరాజు, రైతులు టి.ఏసుబాబు, సూరిబాబు పాల్గొన్నారు.

ఆరు రోజులైనా జమవ్వని నగదు

ప్రజాశక్తి - తెనాలి : రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, అంతే వేగంగా చెల్లింపులు చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలలో వాస్తవం లేదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి అన్నారు. తెనాలి రూరల్ పరిధిలోని కంచర్లపాలెం, తదితర గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేసి ఆరు రోజులు గడుస్తున్నా నగదు జమ కాలేదని రైతులు తమ దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. ఎంటియు 1262 రకం ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయలేదని, ప్రశ్నించిన రైతులకు కొనుగోలు కేంద్రం సిబ్బంది నుంచి సరైన సమాధానం లభించలేదని అన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం బీపీటీతోపాటు నంబర్ల రకం ధాన్యం కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

బాలికలకు ఎస్‌బిఐ శానిటరీ నాప్కిన్స్

ప్రజాశక్తి - చేబ్రోలు : మండలంలోని నారాకోడూరు జెడ్‌పి పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శానిటరీ న్యాప్‌కిన్లను శనివారం అందించారు. ఎస్‌బిఐ నారాకోడూరు బ్రాంచ్ మేనేజర్ ఎం.రేఖరాణి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత అందరికీ అవసరమని, బాలికలు మరింత అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.ఏడుకొండలు, ఎస్‌బిఐ అసోసియేటివ్ షాబాద్ అహ్మద్, ఉపాధ్యాయిని పి.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఆభరణాల దుకాణ నిర్వాహకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - తెనాలి

వ్యాపారంలో ఆటుపోట్లతో మనస్థాపానికి గురైన ఆభరణాల షాపు నిర్వాహకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పట్టణ రజకపేటకు చెందిన కడప వెంకట్రావు(44) చేబ్రోలు మండలం వేజండ్లలో బంగారు ఆభరణాల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఆక్కడి ప్రజలు తాకట్టు పెట్టిన ఆభరణాలను తెనాలిలో శ్రీరామమూర్తి వద్ద తాకట్టు పెట్టాడు. వెంకట్రావు వద్ద గతంలో పని చేసిన వ్యక్తి మరో దుకాణాన్ని ప్రారంభించాడు. ఓ వైపు వ్యాపారంలో నష్టాలు రావడం, తెనాలిలో తాకట్టు పెట్టుకున్న శ్రీరామమూర్తి మోసం చేశాడని భావించిన వెంకట్రావు శనివారం తెల్లవారుజామున ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు శనివారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

ప్రజాశక్తి - తెనాలి

ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు... స్థానిక నాజరుపేటకు చెందిన రావుల నాగమణి(33) నవంబర్ 30వ తేదీన ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేశారు. కుటుంబసభ్యులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు వైద్యశాలకు పంపారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. వైద్యశాల నుండి శనివారం వచ్చిన సమాచారం మేరకు వన్ టౌన్ ఎస్ఐ కె.కోటేశ్వరమ్మ కేసు నమోదు చేశారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు భారతీసినట్లు తెలిసిందని, మఅతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

అరేనా - 2025 విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆత్మకూరులోని నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో వివిధ క్రీడాంశాలపై రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న అరేనా-2025 శనివారం ముగిసింది. విద్యార్థుల కేరింతలు, కోలాహలం మధ్య బహుమతి ప్రదానోత్సవ సభ నిర్వహించారు. పోటీల్లో రాష్ట్రంలోని 24 కళాశాలల నుంచి 878 మంది విద్యార్థులు పాల్గని 18 విభాగాల్లో పోటీ పడ్డారు. విజేతలకు ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు నగదు ప్రోత్సాహకాలను ముఖ్యఅతిథిగా హాజరైన మంగళగిరి ఎస్ఐ సిహెచ్ వెంకట్ అందించారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడం మాత్రమే కాకుండా, క్రీడాస్ఫూర్తి, జట్టు భావన, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చుకోవాలని అతిథులు ఉద్బోధించారు. డాక్టర్ ఎస్కె.ఫైజాన్ అలీ, డాక్టర్ కె.సౌజన్య, డాక్టర్ పి.లక్ష్మయ్య, సాయి శ్రీలక్ష్మి, జోజిబాబు, డాక్టర్ మహర్షి పర్యవేక్షించారు. డాక్టర్ శౌరిలు, సిస్టర్ జి.నిర్మల జ్యోతి, సిస్టర్ అగత, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎం.సుధీర్ పాల్గొన్నారు.

అతిథులతో బహుమతులు అందుకున్న విద్యార్థులు

చోరీ కేసులో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

చోరీ కేసుల్లో ఐదుగురు అరెస్ట్ చేసినట్లు తూర్పు డిఎస్పి అబ్దుల్ అజీజ్ తెలిపారు. పాత గుంటూరు పోలీస్‌స్టేషన్లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... దొంగిలించిన రూ.10 లక్షల నగదులో రూ.3.50 లక్షలను రికవరీ చేసి, 90 గ్రాముల దొంగిలించిన బంగారానికి సంబంధించిన తాకట్టు రసీదులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెడ్ల బజార్, వాసవి కాంప్లెక్స్ సమీపంలో గత ఆగస్టు 10వ తేదీన ముద్రాసు సరస్వతి నివాసంలో చోరీ జరిగిందని, ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి రూ.10 లక్షల నగదు, బంగారు ఆభరణాలు 90 గ్రాములు దొంగిలించారని పాత గుంటూరు పోలీసులకు ఫిర్యాదు వచ్చిందని డీఎస్పీ తెలిపారు. సిఐ వెంకట ప్రసాద్ కేసు దర్యాప్తు చేపట్టగా గుంటూరు సుద్దపల్లి డొంక, దుర్గానగర్ 1వ లైన్ ప్రాంతంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితురాలు అనిత తన భర్తతో విడిపోయిన తరువాత ఆర్థిక ఇబ్బందులతో మిగతా నిందితులతో కలిసి దొంగతనం చేసినట్లు అంగీకరించారు. దొంగిలించిన బంగారాన్ని మేడికొండూరు యూనియన్ బ్యాంక్‌లో తాకట్టు పెట్టి రూ.2,75,000, ఎస్‌బిఐ మేడికొండూరు బ్రాంచ్‌లో తాకట్టు పెట్టి రూ.2,25,000 తీసుకున్నట్లు తెలిపారు. దొంగతనం చేసిన మొత్తం నగదు నుండి రూ.3.5 లక్షల బంగారం తాకట్టు రసీదులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుల్లో గుంటూరుకు చెందిన. మద్దు అనిత, షేక్ కరిముల్లా, రెడ్డి సాయి సంతోష్, గండికోట గోపి, బాణవత్ చందునాయక్ ఉన్నారు. నిందితుల అరెస్టులో ప్రతిభ చూపిన సిఐ వెంకట ప్రసాద్, ఎస్ఐ రెహమాన్, సిబ్బంది మోహన్, నూరుద్దీన్, రామారావును ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్న నాయి బ్రాహ్మణులు

మార్కాపురం ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇటివలన జరిగిన సదస్సులో నాయీబ్రాహ్మణులను సామెతలను ఉదహరిస్తూ హేళనగా మాట్లాడారని, ఆయన తక్షణమే క్షమాపణలు చెప్పాలని పలువురు నాయీ బ్రాహ్మణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రత్తిపాడులో వారు శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ జెఏసి జిల్లా అధ్యక్షులు కొండూరి అంకమ్మరావు, నాయకులు గొవిందు ఆంజనేయులు, నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, శివన్నారాయణ, సాంబశివరావు, చంద్రం నాగ రాజు, పూర్ణ సుబ్బారావు, నాగ రాజు, వెంకట శివ పాల్గొన్నారు.

పేరు మార్పు/సవరణ

నేను గ్రంధి ధనలక్ష్మి, W/o. గ్రంధి అజయ్ కుమార్, నివాసం డోర్.నెం.9-378, గాంధి నగర్, పిడుగురాళ్ళ అర్బన్, పల్నాడు జిల్లా.

ప్రస్తుతం నా యొక్క ఆధార్ లో నా పేరు గ్రంధి ధనలక్ష్మి అని నమోదు కాబడినది. ఇప్పుడు నా పేరు మార్పు/సవరణ చేయగా, గరికపాటి ధనలక్ష్మి, W/o. గరికపాటి అజయ్ కుమార్ **(GARIKAPATI DHANA LAKSHMI, W/o. GARIKAPATI AJAY KUMAR)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు గరికపాటి ధనలక్ష్మి గా పిలవబడును. ఆధార్ లో మార్పు కొరకు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.656/2020

బిట్వీన్:
గోనుగుంట్ల శేషయ్య ....వాది
మరియు
నాదెండ్ల విజయ వగైరాలు. ...ప్రతివాదులు
టు,
2వ ప్రతివాది: నాదెండ్ల రత్న, తండ్రి.లేటు యన్.శివయ్య, నివాసం.వడ్లమూడివారిపాలెం, రొంపిచర్ల మండలం, గుంటూరు జిల్లా,ప్రస్తుతం పల్నాడు జిల్లా

పై నెంబరు దావాలో 2వప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:22-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-12-2024

లంకా విజయకుమార్,
లంకా వంశీకృష్ణ,
వాది తరపు అడ్వకేట్స్,
రవీంద్ర నగర్, గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.263/2020 ఇన్ ఓ.యస్.నెం.656/2020

బిట్వీన్:
గోనుగుంట్ల శేషయ్య ....పిటీషనరు/వాది
మరియు
నాదెండ్ల విజయ వగైరాలు
....రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు,
2వ రెస్పాండెంటు/ ప్రతివాది:
నాదెండ్ల రత్న, తండ్రి.లేటు యన్.శివయ్య, నివాసం.వడ్లమూడివారిపాలెం, రొంపిచర్ల మండలం, గుంటూరు జిల్లా,ప్రస్తుతం పల్నాడు జిల్లా

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.263/2020 పిటీషనులో 2వరెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:22-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-12-2024

లంకా విజయకుమార్,
లంకా వంశీకృష్ణ,
వాది తరపు అడ్వకేట్స్,
రవీంద్ర నగర్, గుంటూరు.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్)
HMOP 58/2024

బిట్వీన్:
చేవూరి అలియాస్ పులి కల్పన ... పిటిషనర్
V/S
చేవూరి నాగరాజు .... రెస్పాండెంట్
To,
చేవూరి నాగరాజు, సుబ్బయ్యపాలెం గ్రామం, రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా

పై నెంబరు హెచ్ఎంఓపి లో పిటిషనర్ రెస్పాండెంట్‌పై విడాకుల కోసం పిటీషన్ వేయగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా ది. 10-12-2025 కు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.10-12-2025

ఇట్లు.
శ్రీరామినేని ప్రసాద్,
పిటిషనర్ తరపు న్యాయవాది,
ప్రకాష్ నగర్, నరసరావుపేట.

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.130/2019

బిట్వీన్:
బెజ్జం శామ్యూల్ ప్రభాకర రావు ....వాది
మరియు
మంచాల చలపతి రావు .... ప్రతివాది
టు,
మంచాల చలపతిరావు, తండ్రి.ప్రభాకర రావు , నివాసం. మండల పరిషత్ స్కూలు, సెకండరీ గ్రేడ్ టీచర్, కాకుమాను మండలం, గుంటూరుజిల్లా (బాపట్ల జిల్లా.)

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.15-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది.15-12-2025

చావా నాగేశ్వర రావు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) : : NARASAROPET
S.O.P.No.9/2024

Between:
01.Joolaganty Venkata Dileep
02. Reddy @ Joolaganty Venkata Rupa
... Petitioners
AND
01. The Branch Manager, Unit Trust of India, Assets Management Company, D.No.31-9-832, 9/2, Arundelpet, Guntur
02. The Branch Manager, Unit Trust of India, Assets Management Company, Kfintech Selenium Tower B, Plot No.31&32, Gachibowli, Financial District, Nanakram guda, Serilingampalli, Hyderabad-500032 ... Respondents

పై నంబరు గల Succession O.P లో పీటీషనర్లకు లేటు జూలగంటి వీరస్వామి గుప్తా గారు తండ్రిగారు అయి వున్నారు. పై నంబరు కేసులో సదరు జూలగంటి వీరస్వామి గుప్తా గారి పేరిటికి రెస్పాండెంట్ కంపెనీకి చెందిన UTI Mutual Fund Units సదరు కంపెనీ నుండి లోగడ కొనుగోలు చేసినందున వారి పేరుతో కలవు. వాటిని ఆయన తదనతరము 1వ పిటీషనరు కు చెందులగున ఒక వీలునామను వ్రాసి మరణించియున్నారు. కావున సదరు పై తెల్పిన Respondent Company కి చెందిన UTI Units 1వ పిటీషనరు పేర మార్చుటకు సదరు రెస్పోండెంట్ కంపెనీ వారు శ్రీ కోర్టువారి వద్దనుండి వారు వారసత్వపు సర్టిఫికేట్ పొందితేనే మార్చగలమని తెలియజేసినందున మరియు 2వ పిటిషనరు 1వ పిటిషనరు పేర మార్చుటకు తనకు ఎట్టి అభ్యంతరములు లేవని తెలియజెసి యున్నారు.

కావున సదరు పిటిషను పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వున్న ఎడల తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము తెలియజేయుటకు ఈ పేపరు ప్రకటన ద్వారా ది.29-12-2025న శ్రీ కోర్టువారి ఎదుట హజరగుటకు ఆర్డరు వేసి వున్నారు. కావున ఆ రోజున ఉ.గం.10.30నిలకు ఎవరికైనా ఆక్షేపణలు వున్నవారు పై తెల్పిన తేదీన శ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ కోర్టు (సీనియర్ డివిజన్) నరసరావుపేట వారి ఎదుట ప్రత్యక్షముగా కానీ వారిచే నియమించ బడు వకీలు గార్ల ద్వారా గాని హాజరై తమయొక్క అభ్యంతరములు తెలుపుకోగలరు, లేనిచో సదరు పై తెల్పిన కేసు మీ యొక్క పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ 29-12-2025

చుండూరు సత్య సాయి బాబు, క్షత్రి సినీల్ సింగ్
పిటీషనర్ల తరుపు న్యాయవాదులు, గుంటూరు
నరసరావు పేట సెల్: 9392356995

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNALCUM-II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.P. No. 2235 OF 2023

Between:-
Kondamadugu Geetha and Others.
... Petitioner
AND
Pidathala Venkata Rangaiah and Others. .
..Respondents
To,
1.Pidathala Narayana,S/o.China Rangaiah, Occ:Driver,R/o.Petlurivari Palem, Narsaraopet,Guntur District,A.P. (Driver Of Lorry bearing No.AP 37 TA 6786)
....R3

NOTICE

Please take notice that the above O P is filed against you and others for grant of compensation and the above case is posted for your appearance on 16-1-2026 at 10:30 a.m. in person or by an Advocate, failing which the case will be decided on merits in your absence.
// BY ORDER OF THE COURT //

GURRAM PRABHAKAR,
Advocate
H.No.5-3-51/P 4 & 5 Gauthamnagar, Vanasthalipuram,Hyderabad.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P No: 29/2022 in O.S No: 342/2018

షేక్. పీరు సాహబ్ .... పిటీషనర్
ఎదిరి
కల్లూరి సీతయ్య (డైడ్) మరికొందరు ...రెస్పాండెంట్స్
ఆర్5 : కల్లూరి వీరాంజనేయులు, తండ్రి సీతయ్య, హిందు, వయస్సు 45 సం॥లు, నివాసం. Door No.15-93. చిన్న పీర్ సాహబ్ వీధి, చిలకలూరిపేట
... 5వ ప్రతివాది.

నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు గల పిటీషన్‌లో 5వ రెస్పాండెంట్ అయిన మీరు, శ్రీ కోర్టువారు మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకో కుండా కావాలని కాలయాపన చేయుచున్నారని తెలుపగా పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసి నదిగా సూచన చేసివున్నారు. సదరు ఆర్డరు ప్రకారం ది. 16-12-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ శ్రీ కోర్టువారి ముందు వాయిదాకు హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయడమైనది.
శ్రీ కోర్టువారి ఆదేశానుసారం
వాయిదా తేదీ :16-12-2025
స్థలం: నరసరావుపేట.

డి.వి. నాగరాజు
పిటీషనర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట
సెల్ :9849361677

మహారాజశ్రీ ప్రధాన సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు : నరసరావుపేట
AS No. 181/2024

బిట్వీన్ :
కంద వెంకటేశ్వర్లు ... అప్పెలెంట్
వర్సెస్
1) మహదేవు మాధవరాజు (డైడ్) మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్

మా క్లయింట్ కంద వెంకటేశ్వర్లు పై కోర్టులో అప్పీలు ఎ.ఎస్.నెం. 181/2024 దాఖలు చేయగా రెస్పాండెంట్ నెం.3కు అనేకసార్లు బత్తా కట్టిన మీకు సర్వు కాలేనందున శ్రీ కోర్టువారు మీకు అనగా రెస్పాండెంట్ నెం.3 పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. వాయిదా ది. 12-12-2025 కావున పై కోర్టులో తేది 12-12-2025న ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా మీ తరఫు లాయరు గారి ద్వారా ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
ఆర్3 అడ్రస్ : మహదేవు ఛత్రపతి శివాజీరాజ తండ్రి : మాధవరాజు, హిందు, వయస్సు 42, నివాసం : డోంర్‌నెం. 29-19-50, శ్రీనివాసనగర్, రాజుగారి బావి దగ్గర, నరసరావుపేట రోడ్డు, వినుకొండటౌన్, పల్నాడుజిల్లా.
వాయిదా : 12-12-2025
నరసరావుపేట.

ఇట్లు
యం.ఆరోగ్యంచౌదరి,
అడ్వకేట్, నరసరావుపేట

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి
ఈపి 12/225 ఇన్ ఓ.యస్. నెం.607/2024

బిట్వీన్ :
మైలా శ్రీనివాసరావు .... డిక్రీ హోల్డర్
ఎదిరి
వరికూటి ఏలేషా ... జడ్జిమెంట్ డేటార్
టు :
వరికూటి ఏలేషా, తండ్రి వెంకట రత్నం, రిటైర్డు ఉద్యోగి (శానిటరీ మేస్త్రీ) తెనాలి మున్సిపాలిటీ, నివాసం: ఇంటి నెం. 24-5-281, మహేంద్ర కాలనీ, బాలాజీరావు పేట, తెనాలి.

ఆర్డర్ 21, రూల్ 46 ఆఫ్ సి.పి.సి నోటీసు

ఈ నెంబరును డిక్రీ హెూల్డర్ మీ తాలూకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పైకమును బి.ఎ. నెం. 20145/2024 ఇన్ ఓ.యస్ నెం.607/2024 జప్తు పొంది యుండి జప్తు పైకమును శ్రీ కోర్టు వారి ద్వారా రాబట్టి ఇప్పించమని కోరుతూ పై కోర్టులో ఈ.పి. దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు శ్రీకోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను మీరు కావాలని తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పేపరు ద్వారా నోటీసు పంపుకోవడమైనది. కాబట్టి మీరు తేది.17-12-2025న పై కోర్టులో స్వయంగా గాని, మీ న్యాయవాది వారి ద్వారా గాని, హాజరయ్యి మీ అక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు యక్స్‌పార్టీగా తీర్మానించ బడును.
వాయిదాతేది: 17-12-2025

ఇట్లు
తోట చంద్రశేఖర్
డిక్రీ హెూల్డర్ తరపు న్యాయవాదులు,
తెనాలి. సెల్ నెం.9849572942

చంద్రవంకలో జంతు కళేబరాలు

వాగులో వేయకుండా చూడాలని స్థానికుల డిమాండ్

జంతుకళేబరాలతో అధ్వానంగా ఉన్న చంద్రవంక

ప్రజాశక్తి - మాచర్ల :
ఎంతో చారిత్రక నేపథ్యంవున్న చంద్రవంక వాగు దుర్గంధ భరితంగా మారింది. ప్రఖ్యాత చెన్నకేశవస్వామి దేవాలయం సమీపంలో మాచర్ల నుండి జమ్మలమడక మార్గంలో చంద్రవంకపై వున్న లోలెవెల్ బ్రిడ్జి వద్ద వాగు జంతువుల కళేబరాలు వేస్తున్నారు. దాంతో ఆ ప్రాంతం దుర్గంధభరితంగా మారింది. అటువైపుగా వచ్చే వాహనదారులను, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రామప్పగుడికి, వినాయకగుట్ట కాలనీ ప్రాంతానికి ఇటువైపు నుండే పోవాల్సివుంది. ఈ దారిలోని చందవ్రంక వాగులో జంతు మళత కళేబరాలను తీసుకువచ్చి పడేస్తున్నారు. ఈ వాగులోని నీటిని పశువులు తాగుతుంటాయి. ఇలా కలుషిత నీరు తాగటం వలన అవి రోగాలబారిన పడే అవకాశాలున్నాయి. అంతేగాక ఈ వాగు నీరు ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఎత్తిపోతుల జలపాతంలో పడతాయి. దాంతో పర్యాటక కేంద్రంకూడా దుర్గంధ భరితంగా మారుతుంది. గతంలో చంద్రవంకలో పుణ్యస్నానాలు చేసేవారని, మాచర్లకు తాగునీరు అందించేదని, అధికారులు తక్షణమే స్పందించి దుర్గదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుని, సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్

28 మంది 'కృష్ణవేణి' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఈ ఫర్ యూ కంపెనీ శనివారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 28 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాంగణ ఎంపికల్లో 150 మంది విద్యార్థులు పాల్గనగా రాత పరీక్ష, హెచ్ఆర్ రౌండ్ ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు శిక్షణా కాలంలో రూ.2.50 లక్షల వార్షిక వేతనం అందుకుంటారని చెప్పారు. ఎంపికైన వారిని కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, టిపిఒ ఎం.బాల కోటేశ్వరరావు, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు ప్రసాద్, సుధాకర్, నందిని, అధ్యాపకులు అభినందించారు.

రేపటి నుంచి క్రీడా మహోత్సవం

ప్రజాశక్తి - రెంటచింతల
విజ్ఞాన్ విద్యాసంస్థల నేతృత్వంలో ఈ నెల 8,9,10 తేదీల్లో రెంటచింతలలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో బాల మహోత్సవం క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు విజ్ఞాన్ యూనివర్సిటీ ఫిజికల్ డైరక్టర్ మోహనకఅష్ణ తెలిపారు. పాఠశాల ఆవరణలో శనివారం ఆయన మాట్లాడుతూ మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన బాల బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అండర్-14, 17 విభాగాల్లో కబడ్డీ ఖోఖో.వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్‌లో 100 మీటర్లు, 800 మీటర్ల పరుగు, 4-100 రిలే, షాట్‌పుట్ లాంగ్ జంప్, చెస్ అంశాల్లో పోటీలు ఉంటాయని వివరించారు. ఇతర వివరాల కోసం 8919984271 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

వినతి పత్రం ఇస్తున్న కార్మికులు, సిఐటియూ నేతలు

సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల వినతి

ప్రజాశక్తి - దాచేపల్లి
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్‌కు పారిశుధ్య కార్మికులు శనివారం వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. పట్టణ జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయరాజు, టి.శ్రీనివాసరావు, కార్మికులు పాల్గొన్నారు.

మృతునికి రైతుసంఘం నివాళి

ప్రజాశక్తి - వినుకొండ
పాముకాటు వల్ల మండలంలోని భారతాపురం గ్రామంలో మరణించి దండే పాండు భౌతిక కాయాన్ని రైతుసంఘం నాయకులు శనివారం సందర్శించి నివాళు లర్పించారు. రేయింబవళ్లు పొలంలో కష్టపడే రైతులు ప్రమాదవశాత్తు మరణించి నప్పుడు ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నివాళులర్పించిన వారిలో శివరామకఅష్ణ, సురేష్‌రాజా, ఆర్.ముని వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, చాంద్‌బాసా ఉన్నారు.

పొలం కోసం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

విరమించాలని టిడిపి మండలాధ్యక్షుని బెదిరింపులు

ప్రజాశక్తి - రాజుపాలెం
అక్రమార్కుల చెర నుంచి తన పొలాన్ని విడిపించాలని 85 ఏళ్ల వృద్ధుడు తన కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన చేపట్టారు. తనకు వారసత్వంగా వచ్చిన ఒక ఎకరం 90 సెట్లు భూమిని ఆన్‌లైన్‌లో ఇతరు పేరుతో నమోదు చేశారని, దీనిపై ఎనిమిదేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కరించలేదని బాధితుడు జంగం నలకోటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలోనీ సర్వే నంబర్ 229/42 ,1ఎ1 లో తమ పొలం ఉందన్నారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఇటీవల తన వియ్యంకుడుకి విక్రయించానని, రిజిస్ట్రేషన్ చేసేందుకు వెళ్లగా పొలం ఇతరుల పేరుమీద ఉందని, పొలాన్ని తమ పేరుతో నమోదు చేయాలని గతంలోనే అధికారులను ఎన్నోసార్లు కలిసినా పట్టించుకోలేదని నలకోటయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. ఒరిజినల్ డాక్యుమెంట్లు, పొలంపై కట్టిన పన్నుల రసీదులు చూపుతూ మీడియా ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు. వారి వద్దకు వచ్చిన తహశీల్దార్ సరోజ మాట్లాడుతూ.. ఈ పొలం అంశం కోర్టు పరిధిలో ఉందన్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పొలం వద్దకు తీసుకెళ్లి విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా బాధితుల నిరసన వద్దకు వచ్చిన టిడిపి మండల అధ్యక్షుడు తమను బెదిరించాడని, నలకోటయ్య కుమారుడు సుబ్రమణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాల్సిన వారే బెదిరిస్తే ఎలాగని ప్రశ్నించారు.

నిరసన తెలుపుతున్న రైతు

ఎన్టీఆర్ ఇల్లు, ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించండి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

ప్రజాశక్తి - వినుకొండ
ప్రధానమంత్రి ఆవాస్ యోజన - ఎన్టీఆర్ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు ప్రక్రియ సోమవారంతో ముగుస్తుందని, అర్హులందరితో దరఖాస్తు చేయించుకు నేందుకు నియోజకవర్గంలోని కూటమి పార్టీల శ్రేణులు కృషి చేయాలని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సొంత ఇల్లు లేని వారికి 'అందరికీ ఇల్లు' పథకం కింద ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు చొప్పున కేటాయి స్తుందని చెప్పారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు సాయం అందిస్తుందన్నారు. అర్హులైన పేదలు గ్రామ సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని వారు కూడా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసేందుకు సచివాలయాలకు వెళ్లిన సమయంలో సిబ్బంది నిరాకరించినా, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పినా వెంటనే తమ దృష్టికి తెస్తే తగిన చర్యలు తీసుకోవడతోపాటు దరఖాస్తు నమోదు చేయిస్తామన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

ఉత్సాహంగా ఒరియేటర్ సీజన్-6

ప్రజాశక్తి-చిలకలూరిపేట
స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గల నారాయణ హైస్కూల్‌లో ఎంఒసి. గ్రాండ్ ఫైనల్-మాస్టర్ ఒరియేటర్ సీజన్-6ను శనివారం నిర్వహించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న 6 బ్రాంచ్లలో మొత్తం 1600 మంది విద్యార్థులలో, అత్యుత్తమ ప్రతిభ చూపిన 180 మంది ఫైనల్‌కు ఎంపికయ్యారు. న్యాయనిర్ణేతలుగా భారతీయ యూనివర్సిటీ కొయంబ త్తూర్ ప్రొఫెసర్ డాక్టర్ పి.సాంబశివరావు, ప్రజాశక్తి రిపోర్టర్ పి.శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కె.శేషగిరిరావు మాట్లాడుతు మాస్టర్ ఒరియేటర్ పోటీ విద్యార్థుల్లో నాయకత్వ లక్షలణాలను, ధైర్యాన్ని, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంచుతుందని చెప్పారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు అందించారు. తొలుత విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. సాదిక్ అహ్మద్, శ్రీను, ఎజిఎం లక్ష్మణరెడ్డి, క్లస్టర్ ప్రిన్సిపాల్ జానకి, రామిరెడ్డి, వాణి, జోనల్ కోఆర్డినేటర్లు భద్రరెడ్డి, గౌసియా బేగమ్, రేహానీ పాల్గొన్నారు.

జెడ్‌పి పాఠశాలలో భారతీయ భాష ఉత్సవ్

ప్రజాశక్తి - పెదకూరపాడు
మండలంలోని 75త్యాళ్లూరులోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాకవి సుబ్రమణ్య భారతి జయంతి సందర్భంగా శనివారం 'భారతీయ భాషా ఉత్సవ్ 2025'ను మెనీ లాంగ్వేజెస్ వన్ నేషన్ అనే థీమ్‌తో నిర్వహించారు. విద్యార్థులు తమ భాషా అనుభవాలను పంచుకోవడానికి డిజిటల్ పాడ్‌కాస్టలో పాల్గొన్నారు. ప్రాంతీయ పండుగలు, సాంప్రదాయాల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎ.శ్రీనివాసరెడ్డి, భాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒక్కసారి నాటితే 30 ఏళ్లపాటు దిగుబడి

ఆయిల్‌పామ్ సాగుపై రెండు గ్రామాల రైతులకు అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్
ప్రతి సంవత్సరం రూ.లక్షకోట్లు ఖర్చు పెట్టి 150 లక్షల టన్నుల వంట నూనెలు దిగుమతి చేసుకుంటున్నామని గోద్రెజ్ ఆగ్రోవేట్ శాస్త్రవేత్త సుభాష్ సంజయ్ చెప్పారు. ఆయిల్ పామ్ సాగుపై మండలంలోని పాకాలపాడు, లక్కరాజు గార్లపాడు గ్రామాల్లో రైతులకు శనివారం అవగాహన కల్పించారు. పల్నాడు జిల్లా ఉద్యానవన శాఖ, గోద్రెజ్ ఆగ్రోవేట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో చేపట్టిన కార్యక్రమంలో కంపెనీ నుండి వచ్చిన శాస్త్రవేత్త సుభాష్‌సంజయ్ మాట్లాడుతూ పామాయిల్ మొక్కలు నాటిన నాలుగేళ్ల నుండి కాపు మొదలై 30 ఏళ్ల వరకు నిరంతరం దిగుబడి ఇస్తాయని చెప్పారు. తెగుళ్లు, చీడపీడల సమస్యలు ఇతర పంటలతో పోలిస్తే చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ పకఅతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకుం టుందని, కోతులు, అడవి పందులు బెడద, ఉండదని చెప్పారు. ఆయిల్ పామ్ కొనుగోలులో దళారి వ్యవస్థ ఉండదని, నేరుగా రైతుల నుండి కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇతర పంటలతో పోలిస్తే పెట్టుబడి ఖర్చు పోను ఎకరాకు నికరంగా రూ.లక్షకుపైగా ఆదాయం వస్తుందని వివరించారు. సత్తెనపల్లి ఉద్యాన అధికారి ఎన్.సురేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను వివరించారు. ఆయిల్ పామ్ మొక్కలు ఖరీదుపై 100 శాతం రాయితీ వస్తుందన్నారు. హెక్టారుకు (రెండున్నర ఎకరాలు) గరిష్టంగా 125 మొక్కలు చొప్పున నాటుకుంటే విదేశీ మొక్కలకు రూ.193, దేశీయ మొక్కలకు రూ.133 రాయితీ ఇస్తామన్నారు. సాగు ప్రోత్సాహంలో భాగంగా అంతర పంటల సాగుకు ఒక హెక్టారుకు నాలుగేళ్లకుగాను 21,000 మించకుండా రాయితీ వస్తుందన్నారు. మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ నరేంద్ర మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతులు డ్రిప్ ఇరిగేషన్‌ను తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. గోద్రెజ్ ఆగ్రోవేట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ సత్తెనపల్లి మండలంలోని దాదాపుగా 400 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రైతులను గుర్తించామని, కంపెనీ ద్వారా ఆయిల్ పామ్ గెలల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాకాలపాడు పిఎసిఎస్ ఛైర్మన్ సత్యనారాయణ, రైతుసేవా కేంద్రం సిబ్బంది కె.ప్రియాంక, జె.జెస్సీ, శివసాయి గోపి, రామకోటిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

విద్యార్థులు సామాజిక బాధ్యతనూ అలవర్చుకోవాలి

బాలోత్సవం వాలంటీర్ల అభినందన సభలో పిన్నమనేని మురళీకృష్ణ

ప్రజాశక్తి- తాడేపల్లి

మంగళగిరిలోని అరవింద మోడల్ స్కూల్‌లో ఇటీవల జరిగిన మంగళగిరి- తాడేపల్లి 3వ పిల్లల పండుగ విజయవంతానికి కృషి చేసిన వాలంటీర్లకు అభినందన సభ శనివారం స్థానిక వైష్ణవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. వక్తలను వేదికపైకి బలోత్సవం ప్రధాన కార్యదర్శి ఆర్.శాంతిరెడ్డి ఆహ్వానించగా సభకు బాలోత్సవం అధ్యక్షులు వి,వి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకఅష్ణ మాట్లాడుతూ ఎమ్‌టిఎంసి బాలోత్సవం విజయవంతం కావటానికి ప్రధానమైన కఅషి వాలంటీర్లదేనని చెప్పారు. విద్యార్థులే భావిభారత పౌరులని, చదువుతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని చెప్పారు. పిల్లలను ఆటపాటల్లో ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. నేడు యువతరానికి మహమ్మరిగా మారిన డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత కథలాలని పిలుపునిచ్చారు. శ్రమను గౌరవించడంతోపాటు, సేవా తత్పరత, త్యాగస్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. బాలోత్సవం కార్యదర్శి ప్రగడ రాజశేఖర్ మాటాడుతతూ విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీయటానికి బాలోత్సవాలు కృషి కొనసాగిస్తాయని హామీ ఇచ్చారు. బాలోత్సవానికి ఆర్థికంగా సహాయం అందజేసిన రోటరీ క్లబ్ మంగళగిరి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. బాలోత్సవం అధ్యక్షులు వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ బాలోత్సవంలో దిగ్విజయంగా సాగటానికి తోడ్పడిన వారందరికీ అభినందనలతో పాటు, భవిష్యత్తులో బాలోత్సవం నిర్వహించే కార్యక్రమాలన్నిం టికీ అండదండలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వి.వెంకటేశ్వరరావు, బాలోత్సవం ప్రతినిధులు ఐజాక్ న్యూటన్, జి.సుబ్బారెడ్డి, పి.విజయ, పుష్పవతి, అంబేద్కర్, ఎస్‌కె బాజీ సైదా, ఇ.వెంకటేష్, డి.చంద్రిక, ఎస్.బాలకృష్ణ పాల్గొన్నారు.

అభినందన సభలో మురళీకృష్ణ, పాల్గొన్న వాలంటీర్లు, విద్యార్థులు

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ కోరారు. ఈ మేరకు పాత మంగళగిరి సచివాలయంలో అడ్మిన్‌కు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాలకృఅష్ణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల్లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు ఇళ్లనూ నిర్మిస్తామని ఎన్నికలకు ముందు మంత్రి లోకేష్ హామీ ఇచ్చిన ఆ దిశగా చర్యలేమీ తీసుకోలేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.చలపతిరావు, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

సచివాలయం వద్ద వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఉద్యోగులతో చైర్‌పర్సన్, సిఇఓ

పంచాయతీరాజ్ శాఖలో 18 మందికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-గుంటూరు

పంచాయతీరాజ్ శాఖలో అటెండర్లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగోన్నతి లభించింది. మండల ఆఫీసులు, హైస్కూళ్లలో అటెండర్లుగా పనిచేస్తున్న 18 మందికి ల్యాబ్ అసిస్టెంట్లుగా, రికార్డ్ అసిస్టెంట్లుగా, లైబ్రేరియన్‌లుగా పదోన్నతి కల్పిస్తూ జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా చేతులమీదుగా శనివారం ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా జెడ్పీ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసి, పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ వి.జ్యోతిబసు, ఇన్‌చార్జి డిప్యూటీ సీఈవో వై. పిచ్చిరెడ్డి, అకౌంట్ ఆఫీసర్ శామ్యూల్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

మాంస వ్యర్థాలను టెండర్ ఏజెన్సీకే అందించాలి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పర్యావరణహితంగా ఉండేలా మాంస వ్యర్థాలను తరలించడానికి టెండర్ పొందిన ఏజన్సీకే నగరంలోని మాంసవి క్రయదారులు వ్యర్థాలను ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో మాంస వ్యర్థాలను తరలించడానికి టెండర్ పొందిన ఏజన్సీ ప్రతినిధులు, చికెన్ షాప్‌ల అసోసియేషన్ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చికెన్ స్టాల్స్ నిర్వహకులు తమకు స్థలం కేటాయిస్తే వ్యర్థాల ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలియచేయగా, స్పందించిన కమిషనర్ ప్రతిపాదనలు ఇస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జిల్లా బాయిలర్ చికెన్ స్టాల్స్ ప్రెసిడెంట్ కిషోర్, పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ సురేష్, మాంస వ్యర్థాలను తరలించడానికి టెండర్ పొందిన ఏజన్సీ నుండి రఫీ పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, సాంస్కృతిక కార్యక్రమలు

చూడముచ్చటగా కిండర్ గార్డెన్ క్రీడోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆత్మకూరు గ్రామంలోని నిర్మల ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం కిండర్ గార్టెన్ క్రీడోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జాన్‌పాల్, హెచ్‌ఎం సిస్టర్ జ్ఞాన సౌందరి, కో-ఆర్డినేటర్ సువిశేషరావు హాజరయ్యారు. చిన్నారులు తమ ఆటలతో, పాటలతో అందరిని అలరించారు. బాల్పుల్లింగ్, మైండ్ గేమ్, మాథ్స్ రేస్, రన్నింగ్ విత్ రింగ్స్, బ్యాక్ వాక్ (వెనక్కి నడవడం), కప్పులతో టవర్ బిల్డ్ చేయడం మొదలైన ఆటల్లో ఉత్సాహంగా పాల్గన్నారు. విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సిస్టర్ జాన్‌పాల్ మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లలు పరిగెత్తడం, దూకడం, ఆడుకోవడం ద్వారా శారీరక అభివఅద్ధితో పాటు మానసికంగా అభివృద్ధికి దోహదం చేస్తాయని చెప్పారు. చదువుతో పాటు ఆటపాటలతో ప్రోత్సహించడం మనందరి భాధ్యతన్నారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, సంస్కృతి ఇవన్నీ కలిపి పిల్లలను సమతుల్యంగా ఎదిగేలా చేయడం తమ బాధ్యతన్నారు.

విట్ యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విట్ గ్రూప్ దార్శనిక వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ 87వ జన్మదిన వేడుకల్లో భాగంగా రక్తదానం ప్రాముఖ్యత, అవగాహన పెంచడం లక్ష్యంగా విట్, గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరాన్ని విట్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ (ఇన్-ఛార్జ్) డాక్టర్ పి.అరుల్మోళివర్మన్, గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ పాథాలజీ, బ్లడ్ బ్యాంక్ విభాగ అధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీధర్ సంయుక్తంగా ప్రారంభించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఇంద్రగంటి శర్మ, విట్ విద్యార్థి సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ పాషా సహకారాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.అరుల్మోళివర్మన్, డాక్టర్ బి.శ్రీధర్, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ డాక్టర్ విశ్వనాథన్ స్ఫూర్తితోనే రక్తదానం శిబిరం ఏర్పాటు చేసామన్నారు. ఇంద్రగంటి శర్మ మాట్లాడుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సమాజం, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా గతంలో అనేక రక్తదాన శిబిరాలను నిర్వహించిందన్నారు.

రక్తదానం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఆకట్టుకున్న వివా విద్యార్థుల 'ప్రాజెక్ట్ ఎక్స్ పో'

ఎక్స్‌పోలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరులోని వివాది స్కూల్ నందు 6 నుండి 9వ తరగతి విద్యార్థులు శనివారం నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్ పో విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు వారు అభ్యసించిన అంశాలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించడంతోపాటు వాటిని తల్లిదండ్రులకు వివరించారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఐఐటి స్థాయి పజిల్స్, ఫిజిక్స్ లో సౌండ్ వేవ్స్, సోషల్ సబ్జెక్ట్ నమూనాలు, తెలుగు భాషలో రామాయణ భాగవత ఇతిహాసాలు, ఇంగ్లీష్ హిందీ తెలుగు లాంగ్వేజ్‌లో బ్రెయిన్ మెమొరీ పవర్ గేమ్స్, ఫిజిక్స్ విభాగంలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్‌టి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సిహెచ్ సరళ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ జ్యోతి మెటిల్డా, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న తాతిరెడ్డి

యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాడేపల్లి

పదో తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ ముద్రించిన స్టడీ మెటీరియల్‌ను పట్టణంలోని జెడ్‌పి పాఠశాలలో హెచ్‌ఎం బి.తాతిరెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థులకు, పాఠ్యాంశాలు సులభతరంగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, నాయకులు షేక్ అన్వర్, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, కె.రాంబాబు, పి.అప్పారావు, నాంచారయ్య, నాగశేషులు, ఉపాధ్యాయులు వెంకటరామయ్య, మంజులవాణి, శ్రీదేవి పాల్గొన్నారు.

క్రికెట్ ఆడుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉపాధ్యాయులకు మండలస్థాయిలో క్రీడా పోటీలను స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రో బాల్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపినవారు ఈనెల 13, 14వ తేదీన మంగళగిరి మండలం నూతక్కి హైస్కూల్లో జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గననున్నారు. క్రికెట్‌లో ఒక జట్టుకు ఎంఇఒ-1 కాజా శ్రీనివాసరావు, మరో జట్టుకు ఎంఇఒ-2 కె.లక్ష్మీనారాయణ కెప్టెన్లుగా వ్యవహరించారు.

అన్నదానం చేస్తున్న అరవపల్లి శ్రీనివాస్

2 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రాతూరు గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 2 వేల మందికి అన్నదానం చేశారు. హోసన్నా మినిస్ట్రీస్ వారు సువార్త సభ నిర్వహించగా అక్కడికి వచ్చిన వారికి అరవపల్లి శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో భోజనం సమకూర్చారు. హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ రమేష్ సందేశం ఇచ్చారు. కోంగంటి ప్రసాద్, మొవ్వ నారాయణ పాల్గొన్నారు.

రాష్ట్ర కాపు జేపసీ కన్వీనర్‌గా పసుపులేటి

ప్రజాశక్తి - చేబ్రోలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా పసుపులేటి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితో కలిసి బాధ్యతలు నిర్వర్తిస్తానని, కాపు రాజ్యాధికారం కోసం కట్టుబడి పని చేస్తానని చెప్పారు. చేబ్రోలుకు చెందిన పసుపులేటి శ్రీనివాస్ గతంలో చేబ్రోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగాను, పొన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. ఆయనుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించి, ఆపరేషన్ చేయించుకున్న వారికి మందులు, కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న 70 మందికి ఉచితంగా కళ్లజోళ్లు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది దర్శి వెంకటేశ్వరరావు, దిలీప్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక సివిల్ జడ్జి కోర్టులో ఈనెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదార్లు సద్వినియోగం చేసుకోవాలని సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు న్యాయమూర్తి ఎం.మహతి కోరారు. అన్ని రకాల సివిల్, చెక్ బౌన్స్ బ్యాంకు వివాదా కేసులు, కుటుంబ వివాద, మనోవర్తి, ఇతర రాజీపడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా నాగిరెడ్డి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా పి.వి.నాగిరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో జగ్గాపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రమోషన్‌పై ఇక్కడ నియమితులయ్యారు. ఇదిలా ఉండగా యడ్లపాడు పంచాయతి కార్యదర్శిగా పనిచేసిన శశికళ నకరికల్లు మండల జిఎస్‌డబ్ల్యూఎస్‌గా, ఉన్నవ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి జయబాబు రెంటచింతల జిఎస్‌డబ్ల్యూఎస్‌గా, కొండవీడు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన విశ్వరూపచారి గురజాల మండల డిఎస్‌డబ్ల్యూఎస్‌గా ప్రమోషన్ పొందారు.

మాట్లాడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోస్పిన్

బాలల వికాసానికి కలిసి పనిచేయాలి

ప్రజాశక్తి - అమరావతి

బాలల హక్కులు, వారి సంరక్షణపై గుడ్‌షెపర్డ్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దిడుగు గ్రామం ఎంపియుపి పాఠశాలలో ఉపాధ్యాయులకు శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ విమల అధ్యక్షత వహించగా రిసోర్స్ పర్సన్‌గా సంస్థ సిబ్బంది దిలీప్ కుమారు మాట్లాడారు. బాలల సంపూర్ణ వికాసం కోసం ఉపాధ్యాయులు, కుటుంబం, సమాజం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిస్టర్ డియానా మాట్లాడుతూ గిడుగు గ్రామాన్ని డ్రాప్ అవుట్ లేకుండా ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని చెప్పారు. పాఠశాలకు రాని పిల్లలను పాఠశాలకు వచ్చేలా ఎలా ప్రోత్సహించాలో వివరించారు. అనంతరం హెచ్‌ఎం జోస్పిన్ మాట్లాడారు.

సత్తెనపల్లి అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎక్సైజ్ సిఐ విజయ్‌కుమార్, యడ్లపాడులో నివాళులర్పిస్తున్న ఎంపీడీవో హేమలతాదేవి, వినుకొండలో నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సత్తెనపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ పి.విజయ్ కుమార్ అన్నారు. తన కార్యాలయం అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎస్ఐ కె.నాగలక్ష్మి, సిబ్బంది పాల్గన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో నివాళులర్పించిన అనంతరం తాలూకా సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిడిఒ వివి.హేమలతాదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని సురేష్ మహల్ వద్ద విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలేశారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.జ్ఞానరాజుపాల్ మాట్లాడారు. నాయకులు ఎం.వేదాద్రి, ఆంతోని, జాన్‌బాషా, మోహన్‌రావు, శంకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

స్థానిక రైలుపేటలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి టి.నాగేశ్వరరావు, నాయకులు బి.మరియదాస్, ఎంఆర్‌పిఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు మాదిగ, కె.నందీశ్వరరావు, ఎమ్మార్పీఎస్ మండల యువసేన అధ్యక్షులు డి.జక్రయ్య మాదిగ, డి.ఎలిషా మాదిగ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లే దారిలోని అంబేద్కర్ విగ్రహానికి టిటిడి బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి, తహశీల్దార్ శ్రీనివాస్‌యాదవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డిటి బ్రహ్మయ్య, కూటమి నాయకులు పాల్గన్నారు. యూటిఎఫ్ నాయకులు విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు పి.రాజారావు, ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్‌కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మస్తాన్‌వలి, మోజేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రాజ్యాంగం కాంకుండా రెడ్‌బుక్ పాలన సాగుతోందని విమర్శించారు.

ప్రజాశక్తి కారంపూడి

స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వైసిపి ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, నాయకులు చిలుకూరి చంద్రశేఖర్‌రెడ్డి మాట్టాడారు. రాంబాబు, కాశీ పాల్గొన్నారు.

పశువులను కొనడంతోపాటు బీమా చేయించాలి : పీడీ

ప్రజాశక్తి - రాజుపాలెం

ప్రభుత్వం అందించే రుణాత్లో మరింత ఆర్థికవఅద్ధిలోకి రావాలని ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీరాణి ఆకాంక్షించారు. పాడి పశువులు కొనుగోలుపై స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం ఏర్పాటు అవగాహన సమావేశానికి హాజరైన పీడీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా రుణాలు తీసుకున్న సభ్యులందరూ ఆదాయాన్ని పెంచుకునేలా యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాలని, జీవనోపాధి పెంపుదలకు గేదెలు మంచి అవకాశమని చెప్పారు. గేదెలను కొనుగోలు చేయడంతోపాటు వాటికి బీమానూ చేయించాలని, తద్వారా గేదెలకు ఇబ్బంది జరిగినప్పుడు తీసుకున్న రుణం ఆగిపోకుండా బీమా మూడేళ్లపాటు ఉంటుందని వివరించారు. సమావేశంలో సంపూర్ణ పశుదాన్ కవచ్ అధికారి విజ్ఞాన్‌బాబు, పశు వైద్యాధికారి రాజ్‌కుమార్, ఎపిఎం శివకుమార్, సిసిలు ఉమామహేశ్వరరావు, చంద్రరావు, విజయమ్మ, కోటమ్మ, వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు, బీమా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని విజయపురిసౌత్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసిన అనంతరం పేదలకు, వఅద్ధులకు, అనాధలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అధ్యక్షులు చింతమళ్ల యాకోబు, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, వైస్ ప్రెసిడెంట్ చింతమల్ల చెన్నయ్య, ట్రెజరర్ రుద్రపాటి ధనుంజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్రబాబు, అమఅతరావ్, పగిడిపల్లి కోటయ్య, మరికంటి రవికుమార్, వేముల ఏడుకొండలు, గొర్రెముచ్చు ఆంజనేయులు, అందె రాంబాబు, సాతులూరి హరీష్, దార్ల నరసింహారావు, అందుగుల అశోక్, ఎలమంద, దళిత నాయకుడు అనోక్, నరసింహారావు, సాగర్‌బాబు పాల్గొన్నారు.

సచివాలయాల పర్యవేక్షణ అధికారిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని గ్రామ సచివాలయాల పర్యవేక్షణ అధికారిగా పియుహెచ్ శ్రీనివాసరావు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బాధ్యతలు చేపట్టారు. ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామ గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రమోషన్‌పై ఈపూరుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చర్యలు చేపడతామన్నారు. సచివాలయాల పనితీరుపై నిరంతర తనిఖీలు చేపడుతామన్నారు.

రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

నరసరావుపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలో బీపీఎస్ - ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.74.50 లక్షలతో అభివఅద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. పట్టణంలో 4 వార్డుల్లో సిసి రోడ్లు, వాటర్ డ్రైనేజీ వాల్, ఆర్‌సీసీ పైపులు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులు చేపటనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయా అభివఅద్ధి పనులు నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని, సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఇటీవల తుపాను కారణంగా మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయిన్లు మరమ్మతులకు గురయ్యాయని, లోతట్టు ప్రాంతాలు జలమయమై సిసి రోడ్లు డ్రెయిన్లు దెబ్బతిన్నాయని, వీటిని మరమ్మతు చేసి పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

సిసి రోడ్ల ప్రారంభం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్యెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ప్రారంభించారు. మరో రూ.10 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్యెల్యే మాట్లాడుతూ అభివఅద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో టిడిపి మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి, మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ రాజుబోయిన మధు మల్లేశ్వరి, వైస్ చైర్మన్ గుండాల లక్ష్మిశ్రీనివాసరావు, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, గుండెబోయిన శ్రీనివాసరావు, గంటా శ్రీను, అంజయ్య, వెండి నాగేశ్వరరావు, అప్పిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అరికట్ల రంగారెడ్డి, కాలె లూర్దు, జయరాజు, సుధాకర్‌రెడ్డి, సైదారావు, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
గుంటూరు జిల్లా
ఆదివారం 7 డిసెంబర్ 2025



గుంటూరులో నివాళులర్పిస్తున్న మేయర్, కమిషనర్, జేసీ, ఎమ్మెల్యే , గుండిమెడ, తాడేపల్లిలో నివాళులర్పిస్తున్న నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

భారత రాజ్యాంగాన్ని నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులు

ప్రజాశక్తి - గుంటూరు

దేశంలోని ప్రజలందరూ సమాన హక్కులతో జీవించేలా భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక లాడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, డిప్యూటీ మేయర్ సజీలా పూలమాల వేసి నివాళి అర్పించారు.కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, కార్పొరేటర్ ఈ.వరప్రసాద్, దళిత సంఘాల నాయకులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో..

స్థానిక అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఉపగ్రంథ పాలకురాలు కందుల ఝాన్సీలక్ష్మీ, ఇతర సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం.విజయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ యాజలి బ్రహ్మయ్య, రికార్డు అసిస్టెంట్ యం.సంజయ్, ఆఫీస్ సబార్డినేట్స్, జె.పర్వీన్ సుల్తానా, జి.కళ్యాణి, సి.హెచ్. వంశీకృష్ణ, కె.ఫణిభూషణం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గుండిమెడలో సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి సీనియర్ నాయకులు జన్న శివశంకరరావు, డి.వెంకటరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ చిన్నతనం నుండే అంటరానితనానికి గురై, ఎన్నో అవమానాలను పొందారని, ఉన్నత విద్యను అభ్యసించి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని చెప్పారు. సమ సమాజ స్థాపన కోసం పేదలందరికీ విద్య హక్కు, సమాన హక్కు వంటివి ఎన్నో రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పి.కృష్ణ, నాయకులు ఎన్.విజయరాజు, బి.సంసోన్, ఏసురత్నం, టి.సాంబయ్య, ఎన్.కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మేక అమరారెడ్డి భవన్లో, మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఏకలవ్య విగ్రహాలకు సిపిఎం ఆధ్వర్యంలో కోట బాబురావు, డి.యోహాన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజాస్వామ్యం తుంగలో తొక్కుతోందని అన్నారు. కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు, కె.మేరీ, బి.గోపాల్‌రెడ్డి, బాషా, ఫిరోజ్‌ఖాన్ వెంకటేశ్వర్లు పాల్గన్నారు. వైసిపి పట్టణ కన్వీనర్ బి.వేణుగోపాల సోమిరెడ్డి, మధు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేశారు. సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలోని విగ్రహానికి కె.కాశయ్య తదితులు పూలమాలలేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయా పార్టీల కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేశారు. బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నివాళులర్పించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీ, ఎంపిపి షేక్ జబీన్, టిడిపి మండల అధ్యక్షులు కె.శ్రీఅనిత, మాజీ ఎంపిపి వి.శ్రీకృష్ణ ప్రసాద్, జి.శ్రీనివాస్ శంకర్ నాయక్, డి.చంటి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల కేంద్రం తుళ్లూరుతో పాటు పలు గ్రామాల్లో బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పూలమాలలేసి నివాళులర్పించారు. పిహెచ్‌సి వద్ద విగ్రహానికి వైసిపి నాయకులు కోలేటి అనిల్ కుమార్, కంతేటి చినవెంకటేశ్వర్లు, ఆలోకం సురేష్, ఆరేపల్లి జోజి, బెజ్జం రాంబాబు, కొప్పుల శేషగిరిరావు, నేలపాటి నాగేంద్రం, కొయ్యగూర వినోద్, బ్రహ్మనాయుడు పూలమాలలేశారు. ఎస్సీ కాలనీలో టిడిపి నాయకులు మేరిగ నాగేశ్వరరావు, అంకం సువర్ణ కమల, కె.ఇశ్రాయేలు తదితరులు నివాళులర్పించారు. దొండపాడులో స్ఫూర్తి సేవా సంస్థ కార్యదర్శి టి.రవి నివాళులర్పించారు.

ప్రజాశక్తి -ఎఎన్‌యు

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావజాలం నేటి అనేక సంక్షోభాలకు పరిష్కార మార్గాలను చూపుతోందని ఉస్మానియా యూనివర్సిటీ పిఎసిపిఇటి డైరెక్టర్ ప్రొఫెసర్ బాలబోయిన సుదర్శన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో వర్సిటీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్ కుమార్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సురేష్‌కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వీరయ్య మాట్లాడారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణంలో పలుచోట్ల అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. రజక చెరువు, హయ్యర్‌పేటలో విగ్రహాలకు పూలమాలలేశారు. హయ్యర్‌పేటలో అందె శామ్యూల్ ప్రసంగించారు.కార్యక్రమంలో డాక్టర్ కారుమంచి రవి కుమార్, విద్యుత్ శాఖ ఎఈ మేడిపల్లి సుందర్‌రావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ మాట్లాడారు. అందె దాసు, అందె సంపత్, కాకి సాంబయ్య, జ్యోతుల ప్రసాద్, న్యాయవాది పిల్లి విద్యాసాగర్, యండ్రపాటి అశోక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గడ్డేటి సుందర్ సునీల్ కుమార్, జనకథ పితామహులు మేకతోటి ప్రభాకర్ రావు, బనిగల ప్రదీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లోని విగ్రహానికి వైసిపి ఆధ్వర్యంలో పూలమాలలేశారు. మండల అధ్యక్షులు చింతలపూడి మురళీకృష్ణ, నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ నాజర్, ఎందేటి వెంకటసుబ్బయ్య, చిర్రాక్ రెడ్డి, గేరా సంజీవ్ పాల్గొన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. నాయకులు ఎ.రామారావు మాట్లాడారు. జె.గోవిందరాజు, సత్యనారాయణ, సత్తిబాబు, వెంకటేష్, బాబురావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

శాంతిపేటలో అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజ్ఞానపురంలో అంబేద్కర్ ఆశయాలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. గొల్లపాలెంలో విగ్రహానికి పూలమాలలేశారు. నుదురుపాడులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీమన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలేశారు. ఆయా క్యాక్రమాల్లో నూతలపాటి సింగయ్య, తురకా వీరయ్య, యనమా ప్రకాష్, కార్యంశెట్టి యోహాన్, తురకా ప్రసాద్, తెనాలి రాజు, కాకి రామారావు, దాసరి మిల్కీయా, నూతలపాటి ఫ్రాన్సిస్, పాలడుగు ప్రసాద్, రాయపూడి ప్రసాద్, తురకా బాబురావు, నూతలపాటి నాగయ్య, చుక్క నాగేశ్వరరావు, మేకతోటి వీరయ్య, నూతలపాటి కోటేశ్వరరావు, గొల్లపాలెం ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

బస్టాండ్ వద్ద విగ్రహనికి టిడిపి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ గింజుపల్లి శివరాంప్రసాద్, నాయకులు రావినూతల చౌదరిబాబు మాట్లాడారు. నాయకులు ఐమాళ్ల దాసు, మందడపు జీవరత్నం, పల్లెపోగు రాజు, కనకరాజు, భాగ్యరావు, బోలె ప్రవీణ్, కుర్రి సుబ్బారెడ్డి, కాకాని సురేష్, వి.సుబ్బారావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీటీసీ భాగ్యారావు,చౌదరి బాబు

బాల్య వివాహాలతో అనేక అనర్థాలు

ప్రజాశక్తి - తెనాలి

బాల్య వివాహాల నివారణపై మండలంలోని కాజీపేట జెడ్‌పి పాఠశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెల్ప్ లైన్ ప్రతినిధి ఆర్.లక్ష్మణ్ మాట్లాడారు. బాల్య వివాహాలు అనేక అనర్థాలకు మూలమని చెప్పారు. సెల్‌ఫోన్‌కు చిన్నారులు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. దీనికి భిన్నంగా వ్యవహరిస్తే చట్టపరంగా నేరమన్నారు. బాల్య వివాహం పరిస్థితులు ఎక్కడ ఎదురైనా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్లు 1098, 181, 108, 104, 1930 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.అపర్ణ, ఎఎన్ఎం బి.నాగరత్నం, అంగన్వాడి కార్యకర్తలు అంజనీకుమారి, శివనాగమల్లేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డాన్‌బోస్కోలో ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి - చేబ్రోలు

స్థానిక డాన్ బోస్కో పాఠశాలలో వార్షిక క్రీడలను శనివారం నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా చేబ్రోలు-4 ఎంపిటిసి ఇంటూరి జయపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలూ అవసరమని, అందరూ క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని చెప్పారు. క్రీడల వల్ల క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ అరుందుల సాగాయ రాణి పోటీలను పర్యవేక్షించారు.

పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

అంబేద్కర్‌కు నివాళులర్పించిన కార్మికులు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారానికి 368వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. యూనియన్ నాయకులు కె.స్టీవెన్, బి.సూర్యప్రకాష్ మాట్లాడారు. దీక్షలను రమాదేవి, శారమ్మ, హిమాంబి, దుర్గాభవాని, నాగమల్లేశ్వరి ప్రారంభించారు. మొలక శారదా, దేరంగుల రమణమ్మ, దామవరపు సువర్ణకుమారి, వేము రిబ్కా, వేములలక్ష్మి కూర్చున్నారు. ఆశీర్వాదం, తుపాకుల నాగేశ్వరావు, వై.సాంబశివరావు, యహోషువ, గంగాధర్, ఇశ్రాయిల్, హగ్గయ్య, దేవా, పిచ్చయ్య, నరసింహారావు, డి.నాగేశ్వరావు, డి.ప్రసాద్ పాల్గొన్నారు.

సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

మహానటి సావిత్రికి ఘన నివాళి

ప్రజాశక్తి- తాడేపల్లి

మహానటి సావిత్రి తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రతిభావంతమైన నటీమణులలో ఒకరని, రాష్ట్ర ప్రజా కాపునాడు అధ్యక్షులు ఎర్రంశెట్టి అంజిబాబు అన్నారు. సావిత్రి 90వ జయంతి సందర్భంగా తాడేపల్లి ప్రజా కాపునాడు కార్యాలయంలో పట్టణ ప్రజా కాపునాడు అధ్యక్షులు పుల్లెపు భాస్కరరావు ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. అంజిబాబు, ప్రజా కాపునాడు పట్టణ అధ్యక్షులు పుల్లెపు భాస్కరరావు, నాయకులు టంకసాల ఈశ్వర్ నాయుడు మాట్లాడుతూ సావిత్రి నటనా ప్రతిభ, అభినయం ఇప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో యువత సెక్రటరీ పూడి రమణ, ఆల్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల వెంకటరమణ, తాటికొండ నాగు, ట్రెజరీ అడపా నరేష్, ప్రచార కార్యదర్శి నక్క నవీన్ రాజా పాల్గొన్నారు.

కాటూరి శిల్పశాలలో వడ్డే ఓబన్న విగ్రహం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న కాంస్య విగ్రహం కాటూరి శిల్పశాలలో రూపుదిద్దుకుంటుంది. వచ్చేనెల 11న ఓబన్న జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయం పక్కన ప్రతిష్టించేందుకు భారీ కాంస్య విగ్రహం తయారుచేస్తున్నట్లు సూర్య శిల్పశాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వడ్డే ఓబన్న విగ్రహాన్ని తయారు చేసే అవకాశం దొరకడం అదఅష్టంగా భావిస్తున్నామని శిల్పులు కళా రత్న కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర పేర్కొన్నారు. పూర్తి 3డి సాంకేతికత, 6.6 అడుగుల ఎత్తుతో సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలంలో ప్రతిష్టించడానికి మరో విగ్రహాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఓబన్న జయంతి సందర్భంగా ఈ రెండు విగ్రహాలు ఆయా ప్రాంతాల్లో ఆవిష్కరణ జరుగుతాయని పేర్కొన్నారు. పలనాటి వీరులు కన్నమదాసు, నాగమ్మ, అణుగురాజు విగ్రహాలను కూడా రూపొందించి పల్నాటి ప్రజల ప్రశంసలు పొందినట్లు పేర్కొన్నారు.

విగ్రహం వద్ద శ్రీనివాసరావు, రవిచంద్ర

స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్

సచివాలయ కార్యదర్శులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - గుంటూరు

నగరంలో వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కృష్ణబాబు కాలనీ, కెవిపి కాలనీ, నల్లపాడుల్లోని పలు ప్రాంతాలను పర్యటించి పారిశుధ్య, అభివఅద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి, ప్రతి ఇంటి నుండి తడిపొడిగా వ్యర్థాలను తీసుకోవాలని, రోడ్ల మీద చెత్త డంపింగ్ పాయింట్‌లు ఉండడానికి వీలు లేదన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో మధ్యాహ్నం కార్మికులు తప్పనిసరిగా డ్రైన్ల శుభ్రం, గ్యాంగ్ వర్క్ లు చేపట్టాలని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, ఎస్ఎస్ ఐజాక్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

బి.ఫార్మసీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో అక్టోబర్‌లో జరిగిన బి.ఫార్మసీ మొదటి సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు సిఇ ఆలపాటి శివప్రసాద్ శనివారం తెలిపారు. రీవాల్యుయేషన్ కోసం ఈనెల 16వ తేదీ లోపు ఒక్క పేపర్‌కు రూ.2070లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సమస్యలు వింటున్న సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ భార్గవ్ తేజ, ఇతర అధికారులు

సిఆర్‌డిఎ గ్రీవెన్స్‌కు 80 అర్జీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో రైతులు, ఇతరుల నుంచి 80 అర్జీలు అందాయి. అమరావతిలో భూమి వ్యవహారాలకు సంబంధించి 75, సామాజిక సంక్షేమం (ఇంజినీరింగ్) విభాగం 2, సామాజిక సంక్షేమం 1, డెవలప్ మెంట్ ప్రమోషన్1, ఎల్‌పిఎస్ ఇన్‌ఫ్రాకు సంబంధించి ఒక అర్జీ చొప్పున అందాయని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ఎ.భార్గవతేజ తెలిపారు. గ్రామకంఠాలు, రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్, ప్లాట్లకు వీధిపోట్లు తదితర సమస్యల గురించి అర్జీలు ఇచ్చారని చెప్పారు. ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాయపూడి సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌ను రాజధానిలోని రైతులు, ఇతరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్‌డేలో సిఆర్‌డిఎ డైరెక్టర్ - ల్యాండ్స్ (క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు, చీఫ్ ఇంజినీర్ జి.వెంకటేశ్వరరావు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, కె.ఎస్.భాగ్యరేఖ, పి.పద్మావతి, ఎ.జి.చిన్నికృష్ణ, జి.రవీందర్, జి.భీమారావు, బి.సాయిశ్రీనివాస నాయక్, సామాజిక సంక్షేమ విభాగ డిసిడిఒ బర్రా శ్రీనివాసరావు, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్‌రాజు, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వే (ఎల్‌ఎ) ఎస్.రవీంద్ర ప్రసాద్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. మధుసూధనరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్యూటీ పార్లర్, టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ

ప్రజాశక్తి - గుంటూరు

బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ టి.సందీప్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 11వ తేదీ నుండి బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్‌లోనూ, 22వ తేదీ నుండి టైలరింగ్ కోర్స్‌ల్లో ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ శిక్షణకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాకు చెందిన గ్రామీణప్రాంత నిరుద్యోగ మహిళలు అర్హులన్నారు. ఉచిత శిక్షణ సమయంలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించడం జరుగుతోందని వివరించారు. ఆసక్తి కలిగిన వారు వివరాలను గుంటూరు కొత్తపేట యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 0863 2336912, 9700687696, 8125397953. 9949930155, 9703405066 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

జిల్లాను ముంచెత్తుతున్న గంజాయి

వీక్షణం

జిల్లాలో గంజాయి విక్రయాలు నిత్యక అత్యంగా మారాయి. గంజాయి సరఫరా, విక్రయం, వినియోగం యథేచ్ఛగా సాగిపోతుంది. గత రెండున్నర నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా 30కేసులు నమోదు చేసి 150 మంది నీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇంకా 30మంది పరారీ లో ఉన్నారు. జిల్లాలో నిత్యం గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి. ఒడిస్సా నుంచి జిల్లాకు పెద్ద ఎత్తున గంజాయి నిల్వలు వస్తున్నాయి. పెద్ద ఎత్తున పోలీసులు తనిఖీలు నిర్వహించి విక్రయదారులను, కొనుగోలు దారులు, వినియోగదారులను ఎక్కడికక్కడ పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. గంజాయి వినియోగించే వారిలో విద్యార్థులు వైద్యులు ఉండటం పోలీసు అధికారులను విస్మయాని గురిచేస్తుంది. ప్రధానంగా గంజాయి సరఫరాదారులు యువత లక్ష్యంగా కళాశాలలో, విశ్వవిద్యాలయాలపై దృష్టి పెట్టాయి. గంజాయి గంజాయి సరఫరా విక్రయాలపై జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. వైద్యులపై కూడా నిఘా పెట్టారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో పాత నేరస్తులపై నిఘా పెంచారు. ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. డ్రోన్ లతో ఎక్కడిక్కడ వినియోగ దారులను గుర్తిస్తున్నారు. గంజాయి విక్రయించే వారిపై నిరంతర నిఘా పెట్టి, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ తెలిపారు. గంజాయి తాగటానికి, ఇతర వ్యసనాలకు అలవాటు పడి, వారి వ్యసనాలను తీర్చుకోవడానికి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఎక్కువ మంది గంజాయి సరఫరా విక్రయాలపై ఆధారపడు తున్నారు. గంజాయి కేసుల్లో ఉన్న పాత నేరస్తుల కదలికలను క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానం వచ్చిన వెంటనే అదుపులోకి తీసుకుని సరఫరా, విక్రయాలపై నిఘా పెంచారు.నగర శివారు ప్రాంతాల్లో, పాడుబడిన గృహాలు, గుబురు చెట్లు, పంట పొలాలు, డంపింగ్ యార్డులు, మొదలగు ప్రాంతాల్లో విస్తృతంగా డ్రోన్ గస్తీ నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి తాగుతున్న యువకులను అదుపులోకి తీసుకుని వారికి సరఫరా చేసిన వ్యక్తులను గుర్తిస్తున్నారు. కిలోల కొనుగోలు చేసి గ్రామాల్లో విక్రయిస్తున్న వ్యక్తులను గుర్తిస్తున్నారు. ప్రధానంగా ఒరిస్సా నుంచి జిల్లాకు వచ్చే వ్యక్తులను గుర్తించాల్సిన అవసరం ఉందని జిల్లా అధికారులు దిగువ స్థాయి అధికారులకు సూచిస్తున్నారు. 10 గ్రాముల గంజాయి ప్యాకెట్లు రూ.500లకు కొనుగోలు చేసి తాగుతున్నారనీ అధికారులు చెబుతున్నారు. గంజాయి మత్తులో యువకులు అనేక నేరాలకు పాల్పడుతున్నట్టు పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. సత్తెనపల్లి మండలం భృగుబండలో ఇటీవల బావ, అతని తల్లి నీ ముగ్గురు యువకులు మత్తులో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన జిల్లాలో కలకలం రేపింది.

(ఎ.వి.డి. శర్మ)

59 మంది వివిఐటియు విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - పెదకాకాని

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులో ప్రొఫెసర్లు

రాజకోట్ కేంద్రంగా నిర్వహించే ప్రముఖ బహుళజాతీయ సంస్థ 'జ్యోతి సీఎన్ సీ ఆటోమేషన్ ప్రవేట్ లిమిటెడ్' కంపెనీలో ఉద్యోగాలకు నంబూరు లోని వివిఐటియులో ఎలక్ట్రికల్ - మెకానికల్ విభాగానికి చెందిన 59 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ శనివారం తెలిపారు. కోర్ బ్రాంచిలకు చెందిన మెకానికల్ విద్యార్థులు 35 మంది, ఈఈఈ విభాగానికి చెందిన 24 మంది ఉద్యోగాలు సాధించినట్లు చెప్పారు. వీరికి శిక్షణ కాలంలో రూ.3.6లక్షల వార్షిక వేతనం ఇస్తారని తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరంకు చెందిన మెకానికల్ విద్యార్థులు 67మంది, ఈఈఈ విద్యార్థులు 75 మంది వివిధ బహుళ జాతీయ సంస్థలలో నియామకాలు పొందారని, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు ఆధునిక సాంకేతికతపై శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి. ప్లేస్మెంట్ డైరెక్టర్ ఎ.వెంకటేష్ అభినందించారు.

సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులు పట్టు సాధించాలి

ప్రజాశక్తి - గుంటూరు

మాట్లాడుతున్న కమలాకాంత్ సేతీ

సైబర్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ డిఫెన్స్ సిస్టమ్ అభివృద్ధి కోసం విద్యార్థులు తాజా అల్గారిథమ్స్, డేటా అనాలసిస్‌పై పట్టు సాధించాలని ఐఐటి శ్రీసిటి సైబర్ సెక్యూటీ నిపుణులు డాక్టర్ కమలాకాంత్ సేతీ అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో మెషిన్ లెర్నింగ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అంశంపై నిర్వహించిన గెస్ట్ లెక్చర్ కార్యక్రమంలో ఆయన పాల్గని మాట్లాడుతూ ఆధునిక యుగంలో సైబర్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ డిఫెన్స్ సిస్టమ్స్ అవసరం మరింత పెరిగిందని అన్నారు. మాల్వేర్ డిటెక్షన్, నెట్‌వర్క్ ఇన్‌ట్రూజన్ డిటెక్షన్, స్టెనోగ్రఫీ వంటి కీలక రంగాల్లో మెషిన్ లెర్నింగ్ ఆధారిత పద్ధతులు అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్ పరస్పర అనుసంధానంతో భవిష్యత్ టెక్నాలజీకి మార్గదర్శకాలు అవుతున్నాయని కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని అన్నారు. విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. అనంతరం సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్‌కు సంబంధించి సాంకేతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, కె.శ్రీనివాస్, ఎఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ రామ్మోహన్‌బాబు, సిఎస్‌సి విభాగాధిపతి డాక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుల సేవలను గుర్తిస్తాం : ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

హోంగార్డుల దినోత్సవంలో పాల్గొన్న ఎస్‌పి వకుల్ జిందాల్

హోంగార్డులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని, వారి సేవలకు తగిన గుర్తింపు ఇస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డు వ్యవస్థ పోలీసులకు అనుబంధంగా కొనసాగుతుందని, అత్యవసర పరిస్థితులు, సంఘ విద్రోహశక్తుల అణచివేత, ప్రకృతి వైపరీత్యాలు వంటివి సంభవించి నప్పుడు పోలీస్ బలగాలతో పాటు సమానంగా ప్రజారక్షణ, సమాజ శ్రేయస్సు కోసం హోంగార్డులు సేవలు అందిస్తున్నారని చెప్పారు. పోలీస్ సిబ్బందితో పాటు హోంగార్డులు కూడా పోలీస్‌శాఖకు చెందిన అనేక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో 520 మంది హోం గార్డులు పనిచేస్తున్నారని చెప్పారు. పోలీస్ ఉద్యోగం అంటే ఎంతో బాధ్యతతో, క్రమశిక్షణతో మెలగడం అవసరమన్నారు. క్రమశిక్షణ తప్పితే శాఖాపరంగా చర్యలు ఉంటాయ న్నారు. హోంగార్డులకు ప్రారంభంలో ప్రభుత్వం గౌరవ వేతనం ఇచ్చేది కానీ ప్రస్తుతం వారికి జీతభత్యాలు అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందని, ఎవరైనా హోంగార్డు మరణిస్తే మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేల అందిస్తున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా అదనపు ఎస్పీ (ఎఆర్) ఎ.హనుమంతు పర్యవేక్షణలో హోంగార్డుల రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో హోంగార్డు అధికారి ఎమ్‌డి.సందాని పరేడ్ కమాండర్‌గా కవాతు నిర్వహిం చారు. హోంమ్ గార్డుల నుంచి ఎస్‌పి వకుల్ జిందాల్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా హోంగార్డులకు నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలైన 27 మందికి బహుమతులను ఎస్పీ ప్రదానం చేశారు. పోలీస్ పరేడ్ మైదానం నుండి మూడు బొమ్మల సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని ఎస్పీ ప్రారంభి ంచారు. డిఎస్పీలు శ్రీనివాసులు, అబ్దుల్ అజీజ్, శ్రీనివాసరెడ్డి, అరవింద్, భానోదయ, ఎస్బి సిఐ శ్రీనివాసరావు, ఆర్ఐలు సురేష్, శ్రీహరిరెడ్డి, శివరామకృష్ణ పాల్గొన్నారు.